# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER - II (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: ప్రశ్నపత్రం **(A & B)** చదువుకోవడానికి **15** నిమిషాలు, జవాబులు రాయడానికి **2.30** గంటలు కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

### సెక్షన్ – I

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** అతిస్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. **4 × 1 = 4**

**1.** 'రాజ్యాంగ సవరణ' అంటే ఏమిటి?

**2.** న్యాయ సేవల సంస్థ ద్వారా ఎవరు ప్రయోజనం పొందవచ్చు?

**3.** ఎన్.టి.రామారావు ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలేవి?

**4.** కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు జవాబును రాయండి.




ప్ర. పై పటం ఏ ఖండంలో ఉంది? దానికి దక్షిణంగా ఉన్న ఖండం ఏది?

www.eenadupratibha.net

## సెక్షన్ – II

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. **5 × 2 = 10**

**5.** కింది అంశాలను చదివి, విశ్లేషించి రాయండి.

**1980 ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు.. కొన్ని రాజకీయ పార్టీలు**

| | నేషనల్ ఫ్రంట్ 1989-90 | యునైటెడ్ ఫ్రంట్ 1996-98 | నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్ 1999-2004 |
|---|---|---|---|
| అధికారంలో ఉన్న పార్టీలు | జేడీ, డీఎంకే, ఏజీపీ, టీడీపీ, జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జేకే ఎన్సీ) | జేకే ఎన్సీ, టీడీపీ, టీఎంసీ, సీపీఐ, ఏజీపీ, డీఎంకే, ఎంజీపీ | జేడీయూ, ఎస్ఏడీ, ఏఐఏడీఎంకే, జేకేఎన్సీ, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతాదళ్, శివసేన |
| మద్దతు ఇచ్చిన పార్టీలు | సీపీఐ, సీపీఎం, బీజేపీ | సీపీఎం | టీడీపీ |

**ఇది ప్రభుత్వంలో భాగస్వాములైన లేదా మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీల జాబితా కాదు. తరచూ అయిదుగురు లేదా అంతకంటే ఎక్కువ ఎంపీలు ఉన్న పార్టీలను పేర్కొనడమైంది.**

**6.** రెండు ప్రపంచ యుద్ధాల వల్ల గెలిచిన, ఓడిన రాజ్యాలు అపారంగా నష్టపోయాయి. మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే కలిగే పరిణామాలు ఎలా ఉంటాయి?

**7.** భారత రాజ్యాంగంలోని నాలుగు మౌలిక సూత్రాలను తెలపండి.

**8.** ప్రాజెక్టుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను రాయండి.

**9.** కింది రేఖా చిత్రాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు**

i) ఏ దశాబ్ద కాలంలో అణ్వాయుధ నిల్వలో రష్యా అమెరికాను దాటి ముందుకు వెళ్లింది?

ii) ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు అణ్వాయుధ నిల్వలు పెంచుకుంటూ వెళ్తే జరిగే నష్టాలను తెలపండి.

www.eenadupratibha.net

## సెక్షన్ – III

సూచనలు: i) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

iii) ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.

iv) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. **4 × 4 = 16**

**10.** ఎ) లెనిన్, స్టాలిన్‌లు ప్రవేశపెట్టిన సంస్కరణలు రష్యాలో ఎలాంటి మార్పులు తీసుకువచ్చాయి?

(లేదా)

బి) ఘర్షణలకు నిలయమైన పశ్చిమాసియా సంక్షోభం గురించి వివరించండి.

**11.** ఎ) జె.పి. ఉద్యమం మరింత తీవ్రతరం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, శాంతి భద్రతలను నెలకొల్పడానికి, దేశ సమగ్రతను కాపాడటానికి, సామాజిక, ఆర్థిక మార్పులను కొనసాగించడానికి అత్యవసర పరిస్థితి అవసరమైందని ప్రభుత్వం దాన్ని సమర్థించుకుంది.

అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్యానికి భంగం కలిగించింది అని చెప్పవచ్చా? మీ అభిప్రాయాలను తెలపండి.

(లేదా)

బి) నైజీరియాలోని అనేక చమురు బావులు బహుళజాతి సంస్థల అధీనంలో ఉన్నాయి. ఇవి చమురును వెలికితీసి తమ లాభాల్లో కొంత శాతాన్ని సైనిక పాలకులతో పంచుకున్నాయి. సాధారణ ప్రజలకు దీని వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. అంతేకాదు విదేశీ చమురు కంపెనీలు పర్యావరణాన్ని పట్టించుకోకుండా యథేచ్ఛగా చమురును వెలికి తీయడం వల్ల తీరప్రాంత వాతావరణంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి. – ఈ పేరా చదివి దీనిపై వ్యాఖ్యానించండి.

**12.** ఎ) స్వాతంత్ర్య పోరాటంలో విశేష కృషి చేసిన గాంధీజీ, సుభాష్ చంద్రబోస్‌లో మీకు నచ్చిన గుణాలేవి?

(లేదా)

బి) యుద్ధాలు సంభవించకుండా ఉంటే ప్రపంచ ప్రజలంతా ప్రశాంతంగా జీవిస్తారు. శాంతిని పెంపొందించడానికి కరపత్రం తయారు చేసి, నాలుగు నినాదాలు రాయండి.

**13.** ఎ) కిందివాటిని ప్రపంచం పటంలో గుర్తించండి.

A) మొదటిసారిగా ఒక వ్యక్తిని (యూరిగగారిన్) అంతరిక్షంలోకి పంపిన దేశం.

B) చంద్రమండలం పైకి మానవుడిని పంపడంలో సఫలమైన దేశం.

C) రెండో ప్రపంచ యుద్ధంలో ఓడిన ఏవైనా రెండు దేశాలు.

(లేదా)

బి) A) ఆస్ట్రియా B) వియత్నాం C) అలస్కా D) బ్రెజిల్

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **పార్టు – B** మార్కులు: 10

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

**iii)** ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానాన్ని ఎన్నుకొని దాన్ని సూచించే ఆంగ్ల పెద్ద అక్షరాన్ని **(A, B, C, D)** బ్రాకెట్లో రాయండి.

**iv)** దిద్దిన, కొట్టివేసి రాసిన లేదా చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. $20 \times \frac{1}{2} = 10$

## సెక్షన్ – IV

**14.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి. ( )

A) 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొన్నవాడు – ఎరిక్ హాబ్స్‌బామ్

B) సమస్యల పరిష్కారానికి యుద్ధం సరైన విధానం – సైనికవాదం

C) రష్యా యుఎస్ఎస్ఆర్‌గా మారింది – 1917

D) బ్రిటిష్ మహిళలకు ఓటు హక్కు లభించిన సంవత్సరం – 1918

**15.** తీవ్రమాంద్యం వల్ల కలిగే ఫలితం ( )

A) ధరలు పడిపోయి ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుంది.

B) కర్మాగారాలు మూతపడతాయి.

C) ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది.

D) అన్నీ

**16.** సన్‌యెట్ – సెన్ సిద్ధాంతాలు ( )

A) జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం

B) దేశభక్తి, ప్రజాస్వామ్యం, సామ్యవాదం

C) జాతీయతావాదం, సామ్రాజ్యవాదం, ప్రజాస్వామ్యం

D) లౌకికరాజ్యం, సమానత్వం, స్వేచ్ఛ

**17.** నైజీరియాలో ఉన్న వివిధ తెగలు ( )

A) హౌసా – ఫులాని, యొరుబా, ముస్లింలు

B) యొరుబా, ఈబో, క్రైస్తవ మతస్థులు

C) హౌసా – ఫులాని, యొరుబా, ఈబో

D) హౌసా – ఫులాని, ఈబో, సింధ్

**18.** ముస్లిం లీగ్ ఏర్పడిన సంవత్సరం ( )

A) 1916 B) 1906 C) 1926 D) 1905

**19.** 'రాచరిక భరణం' అంటే ( )

A) రాచరిక కుటుంబాలకు వ్యక్తిగత ఖర్చులకు ఇచ్చే పెన్షన్

B) రాజులు పేదవారికిచ్చే భరణం

C) స్వాతంత్ర్య సమరయోధులకిచ్చే పెన్షన్

D) ఏదీకాదు

www.eenadupratibha.net

www.eenadupratibha.net

✦ కింది రేఖా చిత్రాన్ని పరిశీలించి **20, 21, 22, 23** ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.




**1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిననాటి నుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.**

**20.** రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేది ( )

A) 1947, ఆగస్టు 15 B) 1950, ఆగస్టు 26

C) 1950, ఆగస్టు 15 D) 1950, జనవరి 26

**21.** భారత రాజ్యాంగంలోని అధికరణాలను సవరించాలంటే ( )

A) పార్లమెంటు మాత్రమే చేపట్టాలి

B) లోక్‌సభ, రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల సభ్యుల ఆమోదం కావాలి

C) దేశాధ్యక్షుడు ఆమోదించాలి

D) అన్నీ

**22.** 1970 లో రాజ్యాంగానికి ప్రధాన మార్పులు చేసినప్పుడు రాజ్యాంగ ప్రవేశికలో ఏ పదాలను చేర్చారు? ( )

A) ప్రజాస్వామ్య, లౌకిక B) ప్రజాస్వామ్య, సామ్యవాద

C) లౌకిక, సామ్యవాద D) అన్నీ

**23.** కిందివాటిని జతపరచండి. ( )

| | |
|---|---|
| 1) 73వ రాజ్యాంగ సవరణ | ఎ) పట్టణ స్థానిక స్వపరిపాలన |
| 2) ఆర్టికల్ 356 | బి) గ్రామీణ స్థానిక స్వపరిపాలన |
| 3) 74వ రాజ్యాంగ సవరణ | సి) సామ్యవాదం, లౌకికవాదం, సమగ్రత |
| 4) 42వ రాజ్యాంగ సవరణ | డి) రాష్ట్రపతి పాలన |

A) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి B) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

C) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ D) 1–బి, 2–డి, 3–సి, 4–ఎ

**24.** హరిత విప్లవం ( )

A) హరితవనాలను పెంచుతుంది. B) ఆహార ఉత్పత్తిని పెంచుతుంది.

C) పరిశ్రమల కాలుష్యం నుంచి రక్షిస్తుంది. D) ఏదీకాదు

**25.** హిందీ వ్యతిరేక ఉద్యమం జరిగిన రాష్ట్రం ( )

A) తమిళనాడు B) కర్ణాటక C) కేరళ D) అస్సాం

www.eenadupratibha.net

**26.** పశ్చిమ్ బంగాలో 'ఆపరేషన్ బర్గా' ను చేపట్టడానికి కారణం ( )

A) భూస్వాముల హక్కులను కాపాడటానికి

B) గ్రామాధికారులకు హక్కులు ఇవ్వడానికి

C) కౌలుదార్ల పేర్లను నమోదు చేసి, వారి హక్కులను కాపాడటం కోసం

D) పేదలకు భూపంపిణీ చేయడం కోసం

**27.** ఐక్యరాజ్యసమితి లక్ష్యం ( )

A) యుద్ధాలను నివారించడం B) శాంతిని నెలకొల్పడం

C) దేశాల స్వయంప్రతిపత్తిని గుర్తించడం D) అన్నీ

**28.** 'నాకొక కల ఉంది.....' అన్న చరిత్రాత్మక ఉపన్యాసం చేసినవారు ఎవరు? ( )

A) లెనిన్ B) మార్టిన్ లూథర్ కింగ్

C) హిట్లర్ D) కెన్‌సారోవివా

✦ **కింది పటాన్ని పరిశీలించి 29, 30 ప్రశ్నలకు జవాబులివ్వండి.**




**29.** మైరాపైబీ ఉద్యమం జరిగిన రాష్ట్రం ( )

A) మణిపూర్ B) మధ్యప్రదేశ్ C) గుజరాత్ D) ఆంధ్రప్రదేశ్

**30.** కేరళలో జరిగిన ఉద్యమం ( )

A) నర్మదాబచావో ఆందోళన B) సారాపై ఉద్యమం

C) సైలెంట్ వ్యాలీ ఉద్యమం D) ఏదీకాదు

**31.** లోక్ అదాలత్‌లను ఏమంటారు? ( )

A) ప్రభుత్వ న్యాయ పీఠాలు B) ప్రజా న్యాయ పీఠాలు

C) ప్రైవేటు న్యాయ పీఠాలు D) అన్నీ

**32.** సమాచార హక్కు చట్టాన్ని ఆమోదించిన సంవత్సరం ( )

A) 2002 B) 2010 C) 2005 D) 2009

**33.** సమాచారాన్ని పొందడానికి పౌరులు చెల్లించాల్సిన రుసుము ( )

A) రూ.50 నుంచి రూ. 100 B) రూ.5 నుంచి రూ. 10

C) రూ.1 నుంచి రూ. 5 D) ఏదీకాదు

# సమాధానాలు

## పార్టు – A

### సెక్షన్ – I

**1. 'రాజ్యాంగ సవరణ' అంటే ఏమిటి?**

జ: చట్టాలను అప్పుడప్పుడు సవరించాల్సిన అవసరం ఏర్పడుతుందని రాజ్యాంగ నిర్మాతలు గుర్తించారు. రాజ్యాంగంలో చేర్పులు, మార్పులు జరిగితే 'రాజ్యాంగ సవరణ' అంటారు.

**2. న్యాయసేవల సంస్థ ద్వారా ఎవరు ప్రయోజనం పొందవచ్చు?**

జ: షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తులు, స్త్రీలు, పిల్లలు, అంగవైకల్యం ఉన్నవారు, పారిశ్రామిక కార్మికులు న్యాయసేవల సంస్థ ద్వారా ప్రయోజనం పొందవచ్చు.

**3. ఎన్.టి. రామారావు ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలేవి?**

జ: పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, మద్యపాన నిషేధం లాంటి సంక్షేమ పథకాలను ప్రకటించారు.

**4. పటాన్ని పరిశీలించి కింద ఇచ్చిన ప్రశ్నకు జవాబును రాయండి.**




ప్ర: **పై పటం ఏ ఖండంలో ఉంది? దానికి దక్షిణాన ఉన్న ఖండం ఏది?**

జ: పై పటం ఆసియా ఖండంలో ఉంది. దానికి దక్షిణాన ఉన్న ఖండం ఆస్ట్రేలియా.

## సెక్షన్ – II

**5.** కింది అంశాలను చదివి, విశ్లేషించి రాయండి.

**1980 ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు.. కొన్ని రాజకీయ పార్టీలు**

| నేషనల్ ఫ్రంట్ 1989-90 | యునైటెడ్ ఫ్రంట్ 1996-98 | నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ 1999-2004 |
|---|---|---|
| **అధికారంలో ఉన్న పార్టీలు** | **అధికారంలో ఉన్న పార్టీలు** | **అధికారంలో ఉన్న పార్టీలు** |
| జేడీ, డీఎంకే, ఏజీపీ, టీడీపీ, జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జేకే ఎన్‌సీ) | జేకే ఎన్‌సీ, టీడీపీ, టీఎంసీ, సీపీఐ, ఏజీపీ, డీఎంకే, ఎంజీపీ | జేడీయూ, ఎస్ఏడీ, ఏఐఏడీఎంకే, జేకేఎన్‌సీ, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతాదళ్, శివసేన |
| **మద్దతు ఇచ్చిన పార్టీలు** | **మద్దతు ఇచ్చిన పార్టీలు** | **మద్దతు ఇచ్చిన పార్టీలు** |
| సీపీఐ, సీపీఎం, బీజేపీ | సీపీఎం | టీడీపీ |

**ఇది ప్రభుత్వంలో భాగస్వాములైన లేదా మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీల జాబితా కాదు. తరచూ అయిదుగురు లేదా అంతకంటే ఎక్కువ ఎంపీలు ఉన్న పార్టీలను పేర్కొనడమైంది.**

జ: 1980 నుంచి ఉన్న కొన్ని రాజకీయ పార్టీలు, సంకీర్ణ ప్రభుత్వాల గురించి కింది అంశాలను తెలియజేస్తున్నాయి.

✦ మెజారిటీ స్థానాలు గెలిచి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి ఏ ఒక్క పార్టీకి లేక 1989 నుంచి 2004 వరకు జాతీయ స్థాయిలో ఏర్పడిన ప్రభుత్వాలన్నీ సంకీర్ణ / మైనారిటీ ప్రభుత్వాలే అని పై అంశాలను బట్టి తెలుస్తోంది.

✦ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనేక జాతీయ, ప్రాంతీయ పార్టీలు కలవాల్సి వచ్చింది.

✦ 1989 – 1990లో నేషనల్ ఫ్రంట్, 1996 – 1998లో యునైటెడ్ ఫ్రంట్, 1998 – 2004లో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌లు అధికారంలో ఉన్నాయి.

✦ కొన్ని పార్టీలు అధికారంలో ఉండగా, మరికొన్ని పార్టీలు ఆ ప్రభుత్వానికి మద్దతునిచ్చాయి.

**6. రెండు ప్రపంచ యుద్ధాల వల్ల గెలిచిన, ఓడిన రాజ్యాలు అపారంగా నష్టపోయాయి. మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే కలిగే పరిణామాలు ఎలా ఉంటాయి?**

జ: మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే జరిగే నష్టం మేధావుల అంచనాలకు కూడా అందనిది. దాని పరిణామాలు కింది విధంగా ఉంటాయి.

✦ రెండు ప్రపంచ యుద్ధాల వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికంటే వారి కంటే ఎన్నోరెట్లు జనాభా మరణించవచ్చు, గాయపడవచ్చు.

✦ విపరీతమైన ఆస్తినష్టం జరిగి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమవుతుంది.

✦ అణుబాంబులు, రసాయనిక ఆయుధాలు ఉపయోగిస్తే భూ ఉపరితలం చాలా వరకు నిస్సారమవుతుంది.

✦ కొన్ని దేశాలు నామరూపాలు లేకుండా తుడిచి పెట్టుకుపోతాయి.

**7. భారత రాజ్యాంగంలోని ఏవైనా నాలుగు మౌలిక సూత్రాలను తెలపండి.**

జ: **సార్వభౌమత్వం:** భారతదేశం అంతర్గతంగా, బాహ్యంగా స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కలిగి ఉందని రాజ్యాంగం తెలియజేస్తుంది.

**సామ్యవాదం:** ఈ పదాన్ని 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చారు. రాజ్యం క్రమేణా అవసరమైన మార్పులను తెచ్చి సమసమాజాన్ని స్థాపించడం అని దీని అర్థం.

**పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం:** శాసన, కార్యనిర్వాహక శాఖ అధికారాల సమన్వయంపై ఆధారపడి ప్రభుత్వం పనిచేస్తూ ఉంటే దాన్ని పార్లమెంటరీ విధానం అంటారు. ప్రజలచేత, ప్రజల కోసం నడిచే ప్రభుత్వమే ప్రజాస్వామ్య ప్రభుత్వం.

**సమాఖ్య విధానం:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రభుత్వాధికారాలు రాజ్యాంగబద్ధంగా పంపిణీ అయ్యే ప్రభుత్వ విధానాన్నే 'సమాఖ్య ప్రభుత్వం' అంటారు.

**8.** ప్రాజెక్టుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను రాయండి.

జ: *ప్రయోజనాలు:*

✦ పెద్దమొత్తంలో నీటిని నిల్వ చేయవచ్చు. ఈ నీటిని సాగునీటికి, తాగునీటికి ఉపయోగించవచ్చు.

✦ వరదలను, కరవును నియంత్రించవచ్చు.

✦ జలవిద్యుత్ లభిస్తుంది.

*ఎదుర్కొనే సమస్యలు:*

✦ అడవులను నరికివేయాల్సి వస్తుంది. తద్వారా పర్యావరణ సమస్య ఏర్పడుతుంది.

✦ అక్కడున్న జంతుసంపద నశిస్తుంది.

✦ ప్రజలు నిర్వాసితులవుతారు.

**9.** రేఖా చిత్రాన్ని గమనించి కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు**

**i) ఏ దశాబ్దకాలంలో అణ్వాయుధ నిల్వలో రష్యా అమెరికాను దాటి ముందుకు వెళ్లింది?**

జ: 1985లో అణ్వాయుధ నిల్వలో రష్యా అమెరికాను దాటి ముందుకు వెళ్లింది.

**ii) ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు అణ్వాయుధ నిల్వలు పెంచుకుంటూ వెళ్తే జరిగే నష్టాలను తెలపండి.**

జ: ఒకరిపై ఒకరికి (దేశాలకు) నమ్మకాలు పోయి, భయాందోళనలు కలుగుతాయి.

✦ ప్రయోగించకపోయినా అణ్వాయుధాలు దగ్గర ఉండటం కూడా ప్రమాదమే. పట్టుదల పెరిగి యుద్ధాలు సంభవించి, పెనువినాశనం జరగవచ్చు.

## సెక్షన్ – III

**10.** **ఎ) లెనిన్, స్టాలిన్‌లు ప్రవేశపెట్టిన సంస్కరణలు రష్యాలో ఎలాంటి మార్పులు తీసుకువచ్చాయి?**

జ: లెనిన్, స్టాలిన్ రష్యాలో అనేక విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారు.

**లెనిన్:** కమ్యూనిస్టు రష్యా స్థాపకుడు, నిర్మాత అయిన లెనిన్ అసలు పేరు 'వ్లాదిమిర్ ఇల్లిచ్ ఉలియనోవ్'. అతని కలం పేరైన 'యన్. లెనిన్'తో ఆయనను పిలిచేవారు. బోల్షివిక్కులకు లెనిన్ (1870 – 1924) నాయకత్వం వహించాడు.

**మార్పులు:** లెనిన్ భూమినంతటినీ జాతీయం చేసి దాన్ని రైతులందరికీ పంచిపెట్టాడు.

✦ ఇతడు ప్రవేశపెట్టిన 'నూతన ఆర్థిక విధానం' ప్రకారం కర్షకులు వారు ఉత్పత్తి చేసిన సరకులను వారే మార్కెట్‌లో విక్రయించేలా చేశాడు.

✦ ధరలను నియంత్రించాడు.

✦ అన్ని కర్మాగారాలను, బ్యాంకులను జాతీయం చేశాడు.

✦ దేశీయ, విదేశీయ అప్పులు రద్దు చేశాడు.

**స్టాలిన్:** 1924లో లెనిన్ మరణం తర్వాత స్టాలిన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడయ్యాడు. ఇతడి నాయకత్వంలో రాజకీయ, ఆర్థిక రంగాల్లో ప్రధానమైన మార్పులు వచ్చాయి.

**మార్పులు:** ఎవరూ శాసించడానికి వీలులేని అధికారంతో సోవియట్ రష్యాని బలమైన ఆర్థికశక్తిగా మలిచాడు.

✦ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాడు. పంచవర్ష ప్రణాళికల ద్వారా రష్యాలో పారిశ్రామిక వృద్ధిని అనూహ్యరీతిలో సాధించాడు.

✦ పెద్దకమతాల వ్యవసాయానికి మారాలన్న ఉద్దేశంతో 'ఉమ్మడి క్షేత్రాలు' ఏర్పాటు చేశాడు.

✦ నిరక్షరాస్యతను నిర్మూలించి, కమ్యూనిస్టు విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాడు.

**(లేదా)**

**బి)** **ఘర్షణలకు నిలయమైన 'పశ్చిమాసియా సంక్షోభం' గురించి వివరించండి.**

**జ:** ఆసియా పశ్చిమ ప్రాంతాన్ని పశ్చిమాసియా అంటారు. ఇదే ప్రాంతాన్ని మధ్యప్రాచ్యం అని కూడా అంటారు.

✦ ప్రధానంగా పాలస్తీనా ఆక్రమణకు సంబంధించి, అరబ్బులు, యూదుల మధ్య పశ్చిమాసియాలో ఘర్షణలు జరిగాయి.

✦ అరబ్బులు నివాసముంటున్న పాలస్తీనా రెండో ప్రపంచయుద్ధానికి ముందు బ్రిటిష్ నియంత్రణలో ఉండేది.

✦ యూదులు పాలస్తీనాని తమ 'వాగ్దత్త భూమి'గా పరిగణిస్తారు.

✦ ప్రాచీనకాలంలో అక్కడి నుంచి యూదులను నిర్వాసితులను చేయడంతో వారు యూరప్, ఆసియా అంతటా వలసలు వెళ్లారు.

✦ ఏసుక్రీస్తుని శిలువ వేయడానికి యూదులను బాధ్యులను చేసి యూరప్‌లో ఉన్న క్రైస్తవులు వాళ్లను వేధింపులకు గురి చేసే వారు.

✦ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూదులను ఏకంచేసి తమ మాతృభూమి అయిన పాలస్తీనాను తిరిగి పొంది, యూదులకు ప్రత్యేక దేశాన్ని నిర్మించడానికి వారిలో ఉద్యమం మొదలైంది.

✦ అయితే అప్పటికే పాలస్తీనియన్లు (వీరిలో ఎక్కువ మంది అరబ్బు ముస్లింలు) అక్కడ నివసిస్తున్నారు.

✦ దీంతో ఆ ప్రాంతం కోసం ఇరువర్గాల ప్రజల మధ్య ఘర్షణ తలెత్తింది.

✦ మధ్యప్రాచ్యంలో, ప్రత్యేకించి అరబ్బు ద్వీపకల్పంలో పెద్దఎత్తున చమురు నిల్వలను కనుక్కోవడంతో సమస్య మరింత సంక్లిష్ట రూపం దాల్చింది.

✦ ఐక్యరాజ్య సమితి కలగజేసుకున్నా ఈ ఘర్షణలు ఆగలేదు. ఇప్పటికీ పాలస్తీనియన్లు దేశ బహిష్కరణ, యుద్ధం లాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటూ, తమ సొంతగడ్డ కోసం, ప్రశాంత జీవనం కోసం పోరాటం సాగిస్తూనే ఉన్నారు.

**11.** **ఎ) జె.పి ఉద్యమం మరింత తీవ్రతరం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శాంతి భద్రతలు నెలకొల్పడానికి, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి సామాజిక ఆర్థిక మార్పులను కొనసాగించడానికి అత్యవసర పరిస్థితి అవసరమైందని ప్రభుత్వం దాన్ని సమర్థించుకుంది. అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్యానికి భంగం కలిగించింది అని చెప్పవచ్చా? మీ అభిప్రాయాలను తెలపండి.**

**జ:** భారతదేశానికి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఆమెకు వ్యతిరేకంగా జయప్రకాష్ నారాయణ్ చేసిన ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. 1975, జూన్ 25 నుంచి 1977, మార్చి 21 వరకు సుమారు 21 నెలల పాటు అత్యవసర పరిస్థితి కొనసాగింది.

***అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్యానికి భంగం కలిగించిందని చెప్పే కారణాలు***

✦ దేశంలో శాంతి భద్రతలు అవసరమంటూ, ప్రభుత్వం అనేక అణచివేత చర్యలకు పాల్పడింది. ఈ కాలంలో అనేక ప్రాథమిక హక్కులను నిలిపివేశారు.

✦ ఏ కారణం లేకుండా అరెస్ట్ చేయడం, హింసించడం, పౌరుల హక్కులకు భంగం కలిగించడం లాంటి అనేక ఘటనలు చోటు చేసుకున్నాయి.

✦ అత్యవసర సమయంలో చేపట్టిన మురికివాడల తొలగింపు, జనాభా నియంత్రణ పేరుతో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించడం లాంటి కార్యక్రమాలు ప్రజల కోపానికి కారణమయ్యాయి.

✦ పౌరహక్కులు లేకపోవడంతో ప్రజలు తమ అసంతృప్తిని వెల్లడి చేసే మార్గాలు లేకపోయాయి. దీంతో ప్రభుత్వానికి దిద్దుబాటు చర్యలు చేపట్టే అవకాశం లేకుండా పోయింది. ఈ కాలంలో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ వల్ల దేశ ప్రజాస్వామ్య స్వభావం బలహీనపడింది.

**(లేదా)**

**బి) నైజీరియాలోని చమురు బావులు అనేకం బహుళ జాతి సంస్థల అధీనంలో ఉన్నాయి. ఇవి చమురును వెలికి తీసి తమ లాభాల్లో కొంత శాతాన్ని సైనిక పాలకులతో పంచుకున్నాయి. సాధారణ ప్రజలకు దీని వల్ల ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు. అంతేకాకుండా విదేశీ చమురు కంపెనీలు పర్యావరణాన్ని పట్టించుకోకుండా యథేచ్ఛగా చమురును వెలికి తీయడం వల్ల తీరప్రాంత వాతావరణంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి.**

**పై పేరా చదివి దానిపై వ్యాఖ్యానించండి.**

జ: నైజీరియాలోని చమురు బావులు ఎక్కువభాగం బహుళ జాతిసంస్థల చేతిలో ఉండటం వల్ల, అవి వాటి లాభాలనే దృష్టిలో పెట్టుకున్నాయి. తీరప్రాంత రక్షణను ఏమాత్రం పట్టించుకోలేదు. అందుకే నైజీరియా తీరప్రాంతంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి.

✦ చమురు బావుల నుంచి వచ్చే వ్యర్థాలు, చమురు సముద్రపు నీటిలో కలవడం వల్ల అక్కడి జీవావరణ వ్యవస్థ ప్రభావితమవుతుంది.

✦ మడ అడవులు చమురును తట్టుకోలేవు. ఈ చమురు నేలలోకి ఇంకి, ప్రతి సంవత్సరం ముంపుకి గురైనప్పుడు తిరిగి నీటిపైకి రావడం వల్ల చాలా విస్తీర్ణంలో మడ అడవులు అంతరించిపోయాయి.

✦ చమురు వల్ల నేలలు, భూగర్భజలాలు కలుషితమై పంటలు నాశనమవుతున్నాయి.

✦ తాగునీరు కలుషితమవుతుంది. నీటి కాలుష్యం వల్ల దీర్ఘకాలంలో క్యాన్సర్ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు.

✦ సముద్రజలాల్లో చమురు ఊటలు చాలా ఎక్కువగా ఉండి తీరప్రాంత పర్యావరణం ప్రభావితమై స్థానికంగా చేపల ఉత్పత్తి పడిపోతుంది. దీనిపై ఆధారపడి జీవించే వారిపై ఈ ప్రభావం పడుతుంది.

✦ భౌతిక వనరులపై నియంత్రణను సాధించడానికి నైజీరియా ఇప్పటికీ ప్రయత్నిస్తోంది.

**12. ఎ) స్వాతంత్ర్య పోరాటంలో విశేష కృషి చేసిన గాంధీజీ, సుభాష్ చంద్రబోస్‌లో మీకు నచ్చిన గుణాలు ఏవి?**

జ: **గాంధీజీ:** భారతదేశంలో ఆయన చరిత్ర చదివినా, లేక విన్నా గాంధీ అంటే ఇష్టపడనివారు ఎవరూ ఉండరు. సత్యాన్నే పలకమని చెప్పడం, స్వయంగా ఆచరించడం ఆయనలో ఉన్న గొప్పగుణం. హింసా మార్గంలో స్వాతంత్ర్యం రాదని గ్రహించి, అహింసామార్గాన్ని ఎంచుకోవటం ఆయనలోని ప్రజ్ఞకు నిదర్శనం. వస్త్రధారణ, మాటతీరు నిరాడంబరానికి అద్దం పడుతుంది. స్వాతంత్ర్య సముపార్జనకు తన జీవితాన్నే అర్పించిన త్యాగశీలి. దేశవిభజన సమయంలో గాంధీజీ శాంతి, సౌభ్రాతృత్వ సందేశాలను పంచుతూ అల్లర్లకు గురైన ప్రజల శిబిరాల మధ్య, ఆసుపత్రుల్లో గడిపాడు. తను ఇంతగా కష్టపడింది ఇటువంటి స్వేచ్ఛ, స్వరాజ్యాల కోసం కాదని మొదటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు సంబరాలు చేసుకోకుండా నిరాహారదీక్ష చేశాడు. గాంధీజీలోని ఈ లక్షణాలన్నీ నాకు నచ్చాయి.

**సుభాష్‌చంద్రబోస్:** స్వదేశంలోనే కాకుండా విదేశాల్లో పర్యటించి సైన్యాన్ని తయారుచేశాడు. తను ఎంచుకున్న మార్గంలోనే ముందుకు వెళ్లాడు. బ్రిటిష్ వాళ్లతో మూడు సంవత్సరాల పాటు యుద్ధం చేశాడు. బ్రిటిష్ పాలకులను తరిమివేయడానికి జపాన్ వాళ్ల సహాయం తీసుకోవాలని భావించాడు. అతడు రహస్యంగా జర్మనీకి, అక్కడ నుంచి జపాన్‌కు వెళ్లి 1942లో భారతీయ సైనికులతో ఒక సైన్యాన్ని తయారు చేశాడు. ఈ విషయంలో గాంధీజీ ఏకీభవించలేదు. అయినప్పటికీ తాను ఎంచుకున్న మార్గంలోనే ముందుకు సాగాడు. సుభాష్ చంద్రబోస్‌లో ఇలాంటి మంచి గుణాలన్నీ నాకు నచ్చాయి.

www.eenadupratibha.net

(లేదా)

బి) యుద్ధాలు సంభవించకుండా ఉంటే ప్రపంచ ప్రజలంతా ప్రశాంతంగా జీవిస్తారు. శాంతిని పెంపొందించడానికి కరపత్రం తయారు చేసి, నాలుగు నినాదాలు కూడా రాయండి.

జ: **యుద్ధాలను ఆపేద్దాం... ప్రశాంతంగా జీవిద్దాం**

మనం రెండు ప్రపంచ యుద్ధాలను చూశాం. వాటివల్ల జరిగిన నష్టాలు మనకు తెలుసు. ఓడిన దేశాలు, గెలిచిన దేశాలు రెండూ నష్టపోయాయి. శాంతికి భంగం వాటిల్లకుండా ప్రతిదేశం ఇంకోదేశంతో శాంతియుత సంబంధాలు కొనసాగించాలి. దేశాల మధ్య ఏవైనా సమస్యలు తలెత్తితే, యుద్ధం అనే ఆలోచన లేకుండా వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ప్రపంచ దేశాల ఆలోచనా విధానం మారాలి. ఇతర దేశాలతో సోదరభావంతో మెలగాలి. దేశాలన్నీ యుద్ధ సామాగ్రిపై పెట్టే ఖర్చును తగ్గించాలి. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఇతర దేశాల సహాయ సహకారాలు అవసరమవుతాయని గ్రహించాలి. యుద్ధాల నివారణకు మనవంతు కృషిచేద్దాం. అప్పుడే ప్రపంచ ప్రజలు భయభ్రాంతులకు దూరమై సుఖసంతోషాలతో జీవిస్తారు.

ఇట్లు

'పాఠశాల విద్యార్థి బృందం'

✦ **'కలిసిమెలసి జీవిద్దాం ప్రపంచశాంతిని నెలకొల్పుదాం'**

✦ **'యుద్ధాలను ఆపేద్దాం ప్రశాంతంగా జీవిద్దాం'**

✦ **'అణుబాంబుల తయారీ వద్దు ప్రపంచ ప్రజల సౌభాగ్యమే ముద్దు'**

✦ **'కలసి ఉంటే కలదు సుఖం తగవులాడుకుంటే తప్పదు ప్రళయం'**

**13.** ఎ) కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

**A)** అంతరిక్షంలోకి మొదటి వ్యక్తిని (యూరిగగారిన్) పంపిన దేశం?

**B)** చంద్రమండలం పైకి పంపడంలో సఫలమైన దేశం?

**C)** రెండో ప్రపంచ యుద్ధంలో ఓడిన ఏవైనా రెండు దేశాలు?

జ:




www.eenadupratibha.net

(లేదా)

బి) కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

**A)** ఆస్ట్రియా **B)** వియత్నాం

**C)** అలస్కా **D)** బ్రెజిల్

జ:




**పార్టు – B: సమాధానాలు**

14-C; 15-D; 16-A; 17-C; 18-B; 19-A; 20-D; 21-D; 22-C; 23-A; 24-B; 25-A; 26-C; 27-D; 28-B; 29-A; 30-C; 31-B; 32-C; 33-B.

రచయిత: బొమ్మిడి నారాయణ రావు

www.eenadupratibha.net